వైభవోపేతం.. శ్రీ కల్యాణ వెంకన్న గరుడోత్సవం

గరుడునిపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చిన శ్రీవారు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వేద పండితుల మంత్రాలు, భక్తుల గోవింద నామాలు , మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, దేవతా మూర్తుల కళా రూపాలతో తుమ్మలగుంట క్షేత్రం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గరుడోత్సవం గురువారం రాత్రి వైభవంగా సాగింది. తిరుమలకు వెళ్లి శ్రీవారి గరుడోత్సవంను తిలకించలేని భక్తాదులు అందరూ తుమ్మలగుంటకు తరలి వస్తుంటారు. ఈ క్రమంలో సాయంత్రం 5 గంటల నుంచే చుట్టు ప్రక్కల ప్రాంతాలు, పక్క మండలాల నుంచి భక్తులు తుమ్మలగుంట కు అధికంగా తరలివచ్చారు. పట్టువస్త్రాలు, స్వర్ణ ఆభరణాలు, విశేష పుష్పాల అలంకరణతో ముస్తాబైన కల్యాణ వెంకన్న గరుడునిపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు. వాహన సేవ ముందు కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతకు ముందు ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ఆ తర్వాత ఉదయం 7 గంటలకు కల్యాణ వెంకటేశ్వర స్వామి మోహినీ అవతారంలో పల్లకీపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారికి సారె సమర్పణ:శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడసేవ ప్రారంభానికి ముందు తిరుపతి రూరల్ మండలం నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీవారికి సారె సమర్పణ చేశారు. సుమారు వెయ్యి మంది గ్రామస్తులు పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, పువ్వులు, పండ్లు తీసుకు వచ్చి స్వామి వారికి సమర్పించారు.మోహినీ అవతారంలో నిత్య కళ్యాణ శోభితుడు తుమ్మలగుంటలో నిత్య కళ్యాణ శోభితుడు.. నిఖిల లోకేశుడైన శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మాండ నాయకుని ఉత్సవాలలో అయిదో రోజు గురువారం ఉదయం స్వామి వారు మోహినీ అవతారంలో పల్లకీపై దర్శనమిచ్చారు. ఈ వాహనంకు వున్న ప్రత్యేకత ఏమంటే మోహినీ అవతారం లో వున్న స్వామి భక్తులను ఆకట్టుకునేలా వివిధ రకాల ఆభరణాలు ధరించి.. కుడి చేతిలో చిలుకను పట్టుకుని.. ముందు ఏర్పాటు చేసిన అద్దంలో ముఖాన్ని చూస్తూ వుంటారు. స్వామి వారి పల్లకీ సేవలో భక్తులు తరించి పునీతులయ్యారు. బ్రహ్మోత్సవాల్లో నేడు.. కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు హనుమంత వాహనం, రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

జన్మనిచ్చిన నేల తల్లిని .. స్వేచ్ఛనిచ్చిన సమరయోధులను గౌరవించాలి:రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేందుకే నా మట్టి.. నాదేశం కార్యక్రమమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనసర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం నగరి నియోజకవర్గం నగరి పట్టణంలో నామట్టి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఓంశక్తి ఆలయం వద్ద నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు దేశభక్తి నినాదాలు చేస్తూ బారీ ర్యాలీ నిర్వహించారు. టవర్‌క్లాక్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.ఐదు మండలాల నుంచి వచ్చిన మట్టిని ఒకచోటకు చేర్చి ఆ మట్టిని చేతబట్టి ప్రతిజ్ఞ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ దేశభక్తి మన జీవనాడుల్లో ఉండాలన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి నా దేశం నా మట్టి అనే భావన కలగాలని, దేశంలో ఉన్న ప్రతి వ్యక్తి దేశం చరిత్రను, సాధించిన ఘనతను తెలుసుకోవలని, దేశం కోసం జీవితాలను పణంగా పెట్టి అమరులైన వీరులను ప్రతి గ్రామం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగంతోనే స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందన్నారు. ప్రతి పౌరునికి ఆ బాధ్యతను తెలియజేసేందుకే ఆజాదీకా అమృత్‌మహోత్సవ్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి భీమవరంలో మన్యం వీరుని విగ్రహాన్ని ఆవిష్కరించారని, తిరుపతిలో ట్రిబ్యూట్‌వాల్ నిర్మిస్తున్నారని అందులో మన రాష్ట్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించేలా, వారి వివరాలు అక్కడే ఉన్న క్యూర్ కోడ్‌లో తెలుసుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళివెంకయ్య మన రాష్ట్రంలోని కృష్ణాజిల్లా వ్యక్తి కావడం, రబీంద్రనాద్ ఠాగూర్ రాసిన జాతీయ గీతాన్ని తొలిసారి అన్నమయ్య జిల్లా మదనపల్లెలోనే ఆలపించడం మన గర్వంగా చెప్పుకునే అంశాలన్నారు. పింగళి వెంకయ్య కుటుంబాన్ని గుర్తించింది ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే అని గుర్తుచేశారు. ఎందరో త్యాగధనులు నడిచిన నేలపై మనమూనేడు నడుస్తున్నామన్నారు. మన మట్టి ఎంతో పవిత్రమైందన్నారు. గాలి, నీరు, సారవంతమైన నేలను బావితరానికి అందించడానికి నేలతల్లిని కాపాడుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్లు పీజీ నీలమేఘం, హరి, వైస్‌చైర్మన్‌లు బాలన్, జయప్రకాష్, శంకర్, వెంకటరత్నం, ఎంపీపీలు భార్గవి, మునివేలు, దీప, విజయలక్ష్మి, జమున, మున్సిపల్ కమిషనర్లు వెంకట్రామిరెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఎంపీడీవోలు లీలామాదవి, ప్రసాద్, చంద్రమౌళి, భానుమూర్తి, అరుణ నియోజకవర్గ పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అడవిలో తెల్లరాయి దొంగలు పడ్డారు

ప్రభుత్వ భూములనూ వదలని అక్రమార్కులు ఎల్లలు దాటుతున్న తెల్లరాయి

జెసిబి ని స్వాధీనం చేసుకున్న తహసీల్దార్

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలో తెల్లరాయి దొంగలు రెచ్చిపోతున్నారు. అటవీ, ప్రభుత్వ భూములను సైతం వదలకుండా కనిపించిన చోటల్లా ఎక్స్‌కవేటర్‌తో అక్రమంగా తవ్వకాలు చేసి లక్షలు ఆర్జిస్తున్నారు. అనేక గ్రామాల్లో తెల్లరాయి దొంగలు ఈ వ్యవహారం నిర్విఘ్నంగా సాగిస్తున్నారు. వారు రాజకీయ పలుకుబడి ఉన్నవారు కావడం, ముఖ్య నేతల అండదండలు ఉండటంతో అటవీశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. దీంతో వైట్‌క్వార్ట్జ్ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. తెల్ల ఖనిజాన్ని లారీల్లో, ఇతర వాహనాల్లో ఎల్లలు దాటిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక రాజకీయ నాయకులు ఒత్తిళ్ళు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి విదేశాల్లో డిమాండ్ మండలంలోని నాయుడు చెరువు కండ్రిగ, పెండేరెడ్డి పల్లి,గ్రామాల పరిధిలోని అడవిలో తెల్లరాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాలపై కన్నేసిన అక్రమార్కులు రాత్రివేళల్లో ఎక్స్‌కవేటర్‌తో విచ్చలవిడిగా ఖనిజాన్ని తవ్వితీస్తున్నారు. ఈ ప్రాంతాల్లో లభ్యమవుతున్న తెల్లరాయి నాణ్యతలో నెంబర్‌వన్‌గా ఉండటంతో విదేశాల్లో డిమాండ్‌తోపాటు మంచి ధర పలుకుతోంది. అడవిలో లభ్యమయ్యే ఈ తెల్లరాయికి మంచి ధర ఉంటుంది. సాధారణ రాయి అయితే టన్ను రూ.5వేలు. మొదటి శ్రేణి రాయి టన్ను రూ.25వేలు. ఇది ఒక టిప్పర్‌కి రూ.7.50 లక్షలు పలుకుతోంది. తెల్లరాయితో గాజు గ్లాసు, గిన్నెలు తయారు చేస్తారు. ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా ఇక్కడ తెల్లరాయిని తవ్వుతున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న క్వారీల అనుమతి పత్రాలతో అక్రమంగా తరలిస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండికొడుతున్నారు. జోరుగా అక్రమ తవ్వకాలు హస్తకావేరి గ్రామ సమీపంలోని నాయుడు చెరువు కండ్రిగ, పెండేరెడ్డి పల్లి గ్రామాల్లోని అటవీ భూముల్లో యంత్రాల ద్వారా బావి ఆకారంలో గోతులు తీసి అందులో నుంచి రాయిని వెలికి తీస్తున్నారు. అనంతరం రోజువారీ కూలీల ద్వారా అవసరమైన మేరకు రాయిని సైజులుగా కొట్టిస్తున్నారు. దాన్ని రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా లారీలకు లోడ్ చేయించి చెన్నైకి తరలిస్తున్నారు. అక్కడి వ్యాపారులు వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం. . మండలంలోని నాయుడు చెరువు కండ్రిగ సమీపంలోని భూమి లో అక్రమంగా తెల్లరాయిని వెలికి తీస్తున్నారంటూ బాలాయపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు కి అటవీశాఖధికారులు ద్వారా సమాచారం అందింది. దీంతో తహసీల్దార్ శ్రీనివాసులు వారి సిబ్బంది తో బుధవారం మధ్యాహ్నం క్వారీ ప్రాంతానికి వెళ్లారు. ఖనిజాన్ని తవ్వుతున్న ఎక్స్‌కవేటర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా తెల్లరాయి తవ్వకాలు జరుపుతున్నట్టు తమ దృష్టి కి వస్తే, వాహనాలు సీజ్ చేయడం తో కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి రోజా



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల యువజనసర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్.కె.రోజా నగరి పట్టణ ప్రజలకు పదిహేను సంవత్సరాల పాటు ఒక కలగా మిగిలిన షాపింగ్ కాంప్లెక్స్ నూతన భవనం నిర్మాణానికి 2 కోట్ల 30 లక్షల 36 వేల రూపాయలతో 31రూములతో సంత మైదానం నందు శరవేగంగా జరుగుతున్న పనులను ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు ఈ కార్యక్రమంలో నగరి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు స్టేట్ డైరెక్టర్లు చైర్మన్లు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమిషనర్ ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత : ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని గూడూరు ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం గూడూరు పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి ఆ ఇళ్లలో నివాసం ఉంటున్న వారి ఆరోగ్య స్థితిగతులను నమోదు చేస్తారన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్యం అందిస్తారన్నారు. వార్డుల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ వైద్య శిబిరాల్లో వివిధ రంగాల్లో నిష్ణాతులైన ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. రోగనిర్ధారణ కోసం వివిధ రకాల పరీక్షలు ఉచితంగా వైద్య శిబిరంలో నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజవకు వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

చిత్తూరులో ఘనం గా మేరా మట్టి మేరా దేశ్ వేడుకలు

దేశ ఔన్నత్యాన్ని కాపాడుదాం జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: భారతదేశ సమగ్రతను దేశ ఔన్నత్యాన్ని కాపాడుదామని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పిలుపు నిచ్చారు..ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం చిత్తూరులో మేరా మట్టి మేరా దేశ్ కలశ యాత్ర లో భాగంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, డి ఆర్ ఓ ఎన్ రాజశేఖర్, ఇండో టిబెట్ బోర్డర్ పోలీస్ డిప్యూటీ కమాండెంట్ ఆశిష్,జడ్పీ వైస్ చైర్మన్ రమ్య,జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని, హౌసింగ్ పి డి పద్మనాభం, డీపీఓ లక్ష్మి, పి వి కే ఎన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాను ప్రకాష్,జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి విజయ శంకర్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ జిల్లా టూరిజం అధికారి నరేంద్ర, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు కలెక్టరేట్ లో జరిగిన ర్యాలీ అనంతరం డిఆర్డిఏ సమావేశ మందిరం నందు కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. భారతదేశ సమగ్రత సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే విధంగా ఆజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమము చేపట్టి మట్టిని సేకరించి దేశ రాజధానిలోని పార్లమెంటుకు పంపడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 9న స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం చేసు కోవడంజరిగిందన్నారు.ఈ నెల 31 వరకుఈకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. గ్రామాలు మండలాల నుంచి సేకరించిన మట్టిని పార్లమెంటుకు పంపడం జరుగు తుందన్నారు. నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టి ని కలెక్టర్ ఇతర అధికారుల సమక్షంలో కలశం లో భద్రపరచడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులచే వందేమాతరం అంటూ. దేశభక్తిని పెంపొందిస్తూ సాగిన నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పంచ ప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు.

నేడు తిరుపతి ఆర్.ఎస్.బ్రదర్స్ ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతిలోని రేణిగుంట రోడ్డు మినర్వా హోటల్ ఆవరణలో నిర్వహిస్తున్న ఆర్.ఎస్.బ్రదర్స్ వస్త్ర షోరూమ్ ప్రథమ వార్షికోత్సవం శు క్రవారం జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు సినీనటి అనుపమ పరమేశ్వరన్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే షోరూమ్ వారి ఆఫర్లను ఆమె ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు.

చంద్రగిరి ఎమ్మెల్యే గా పులివర్తి నానికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - పాకాల : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా "బాబుతో నేను" మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం తో కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.గురువారం సాయంత్రం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ లో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు మహిళలు, హారతులతో నాయకులు,కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, పక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించాలని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో టిడిపి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాం. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని....నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. గెలిచిన ఆరు నెలల్లో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాం.... ఈ నాలుగేళ్లలో చంద్రగిరి నియోజకవర్గం లో అభివృద్ధి ఏమాత్రం జరిగిందో ప్రజలకు వివరిస్తూ వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

సారూ...! ఇదేం చోద్యం..?

ఆలయ సెక్యూరిటీకి ట్రాఫిక్ విధులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'అయిన వారికి ఆకుల్లో... కాని వారికి కంచాల్లో' ఈ సామెత అందరికీ తెలిసిందే. శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులకు ఈ సామెత బాగా వర్తిస్తుంది. తమకు అనుకూలంగా ఉన్న వారికి... స్వామి భక్తి చాటుకునే వారికి నచ్చిన చోట విధులు కేటాయిస్తారు. కాదంటే గోశాలలోనో... ట్రాఫిక్ లోనే ప్రాధాన్యత లేని చోట పడేస్తారు. ఇపుడు ఇదే జరుగుతోంది.శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిధిలో 185మంది సెక్యూరిటీ సిబ్బంది పని చేసేలా ఓ ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందం కుదిరింది. అయితే ప్రస్తుతం 153మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రధాన ఆలయంతో పాటు... అనుబంధ ఆలయాల వద్ద విధులు కేటాయించాలి. ఇదీ నిబంధన. అయితే ముక్కంటి ఆలయ అధికారులు ఈ నిబంధన పాటించడం లేదు. ఆలయ పరిధిలో విధులు నిర్వర్తించాల్సిన సెక్యూరిటీ సిబ్బందికి నాలుగు మాడ వీధుల్లో ట్రాఫిక్ నియంత్రణ చేసే పని అప్పగించారు. భేరివారిమండపం, పెళ్లిమండపం, బిక్షాల గాలిగోపురం, సూపర్ బజారు కూడలిలో వీరికి విధులు కేటాయిస్తున్నారు. పోలీసులకు బదులు వీరు ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. వాస్తవానికి మాడవీధుల్లో ట్రాఫిక్ నియంత్రణ చేసే బాధ్యత పోలీసులది. ఇందుకోసం ప్రత్యేక పోలీసులు ఉన్నారు. అయితే వీరికి బదులు ఆలయ సెక్యూరిటీ సిబ్బందికి ఈ విధులు ఎందుకు అప్పగించారో అర్థం కావడం లేదు. ట్రాఫిక్ లో ఆలయ సెక్యూరిటీ విధులు నిర్వర్తిస్తుంటే... పోలీసులు మరెక్కడో తిరుగుతూ ఉంటారు. ఆలయ సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన లేదు. ఈ కారణంగా మాడవీధుల్లో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి సెక్యూరిటీ సిబ్బందిని ట్రాఫిక్ విధుల నుంచి తప్పించి... ఆలయంలోనే విధులు ఇవ్వాల్సి ఉంది. ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను పోలీసులే చూసుకునే విధంగా వారికి చెప్పాల్సి ఉంది.

'శ్రీకాళహస్తిలో ఇంకా బాగా కష్ట పడాలి'

ప్రస్తుత పరిస్థితి చూస్తే పోటా పోటీ ఉంది: టీడీపీ రాజకీయ వ్యూహకర్త రాబిన్ శర్మ



విశాలాంధ్ర-తొట్టంబేడు: "శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ నేతలు ఇంకా బాగా కష్ట పడాలి. ప్రస్తుత పరిస్థితి చూస్తే పోటా పోటీగా ఉంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిర్లక్ష్యం చేస్తే నష్టం జరుగుతుంది. ప్రజల్లో వైసీపీపై ఉన్న అసంతృప్తిని టీడీపీకి సానుకూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది" అంటూ ఆ పార్టీ రాజకీయ వ్యూహకర్త రాబిన్ శర్మ సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును నైపుణ్యాభివృద్ధి కేసులో జైలుకు పంపడం... అదేవిధంగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి భయాందోళనలకు గురి చేయడం వంటి పరిస్థితుల్లో క్షేత్ర స్థాయిలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి రాబిన్ శర్మ బృందం రహస్యంగా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తోంది. ఇందులో భాగంగా రాబిన్ శర్మ స్వయంగా బుధవారం శ్రీకాళహస్తికి వచ్చారు. తనను తాను పరిచయం చేసుకోకుండా సామాన్య వ్యక్తిలాగే తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ పరిస్థితి గురించి కొంతమంది కార్యకర్తలతో అభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం ఎన్టీఆర్ భవన్ లో కొంతమంది ద్వితీయ శ్రేణి నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా రాబిన్ శర్మ కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటే ఇపుడు పడుతున్న శ్రమ చాలదని... పూర్వ వైభవం కోసం మరింత శ్రమించాల్సి ఉంటుందని రాబిన్ శర్మ సూచించినట్లు తెలిసింది. (వాస్తవానికి రాబిన్ శర్మ శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చినట్లు సామాన్య కార్యకర్తలకు ఎవరికీ తెలియదు. శ్రీకాళహస్తి పరిస్థితులపై రాబిన్ శర్మ టీడీపీ అధిష్టానానికి ఏ విధంగా నివేదిక ఇస్తారోనని స్థానిక నేతలు కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. శ్రీకాళహస్తిలో టీడీపీ విజయం సాధించాలంటే నాయకత్వం అందుబాటులో ఉండాలని కార్యకర్తల బాగోగులు పట్టించు కోవాలని అతి విశ్వాసం వీడి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఉందని సామాన్య కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రతి కార్యకర్త అభిప్రాయాన్ని గౌరవించి వారు క్రియాశీలకంగా పని చేసే విధంగా కార్యోన్ముఖులను చేయాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉంది.

ప్రభుత్వ పాఠశాల స్వీపర్స్ యూనియన్ వర్కర్ సమస్యలు పరిష్కరించాలి - రాధాకృష్ణ

విశాలాంధ్ర -తిరుపతి : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్ యూనియన్ జిల్లా సమితి సమావేశం బైరాగి పట్టెడ లో గంధమనేని శివయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ- స్వీపర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్ కి అతి తక్కువ వేతనం 6000 డబ్బులు ఇస్తున్నారని పని భారం విపరీతంగా పెరుగుతోందని గతంలో వీరు పాఠశాల ప్రారంభంకు మునుపు పాఠశాలను శుభ్రం చేసి ఇళ్లకు వెళ్లే వారిని ఇప్పుడేమో ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం ఉదయం ఏడు నుండి సాయంత్రం నాలుగు వరకు ఉండాలి అని షరతులు పెడుతున్నారని ఇస్తున్న వేతన మేము 6000 కనీసం బాత్రూంలో క్లీన్ చేయడానికి చీపుర్లు గానీ పెనాయిల్ గాని ఏమి ఇవ్వటం లేదని కనీసం కార్మికులుగా వీరిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వడం గానీ యూనిఫాం పంపిణీ చేయడం కానీ ఈఎస్ఐ-పీఎఫ్ సౌకర్యం కల్పించడం కానీ ఏవి చేయడం లేదని వారు అన్నారు .స్వీపర్స్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నవంబర్ మొదటి వారంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయాలు వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్వీపర్ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఏఐటియుసి వారికి అండగా ఉంటుందని వారికి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కనీసం 15 వేల రూపాయల జీతం చెల్లించాలని ఈఎస్ఐ-పిఎఫ్ సౌకర్యం కల్పించాలని యూనిఫాం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుశీల లాజరస్ నాయకులు పార్వతి.జ్యోతి.చిట్టెమ్మ.సుమతి. ఉమ.గంగా.గురవమ్మ. నాగమ్మ మరియు స్వీపర్స్ పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన జపాన్ వ్యాపార ప్రతినిధుల బృందం

- దేశంలోని అత్యుత్తమ పారిశ్రామిక పార్కులలో ఒకటిగా ప్రశంస

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ఒసాకాలోని జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ మురహషి యసుయుకి, ఒసాకా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఇంటర్నేషనల్ బిజినెస్ కమిటీ చైర్మన్ టొమిటా మినోరు ఆధ్వర్యంలో 23 మంది ప్రముఖ జపాన్ వ్యాపార ప్రతినిధుల బృందం గురువారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వీరికి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ అత్యున్నత స్థాయి మౌళిక సదుపాయాలు, వేగవంతమైన అభివృద్ధి మరియు శ్రీసిటీలో తయారీ యూనిట్లను నెలకొల్పడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాల గురించి శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ బోగ్డన్ జార్జ్ వివరించారు. జపాన్ కు చెందిన ప్రముఖ వ్యాపార ప్రతినిధులు మరియు జెట్రో, ఓసిసిఐ ఉన్నతాధికారులు శ్రీసిటీ పర్యటనకు రావడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశంలో రెండవ అతిపెద్ద జపాన్ పరిశ్రమల కేంద్రమైన శ్రీసిటీలోని వ్యాపారానుకూల వాతావరణం, ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రభుత్వ సహకారం తప్పకుండా వీరిని విశేషంగా ఆకట్టుకుంటాయని, ఫలితంగా శ్రీసిటీలో జపాన్ పెట్టుబడులు మరింత పెరుగడానికి దారి తీస్తుందన్నారు. జపనీస్ భారీ పరిశ్రమలకు అవసరమైన సరఫరా గొలుసు సంస్థలు కూడా తమ పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేట్టు ప్రోత్సహించే అనువైన పర్యావరణ వ్యవస్థ శ్రీసిటీలో ఉందంటూ ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం పట్ల టొమిటా మినోరు సంతృప్తిని వ్యక్తం చేశారు, శ్రీసిటీ వ్యాపార సామర్థ్యం, వేగవంతమైన అభివృద్ధి తమను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. మురహషి యసుయుకి మాట్లాడుతూ దేశంలోని అత్యుత్తమ పారిశ్రామిక పార్కులలో ఒకటిగా శ్రీసిటీని ప్రశంసించారు.ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్, ఆటో విడిభాగాలు, టెక్నికల్ టెక్స్‌టైల్స్ మొదలైన రంగాలకు చెందిన ప్రముఖ వ్యాపార సంస్థల ప్రతినిధులు ఈ పర్యటనలో పాల్గొన్నారు, శ్రీసిటీ మౌళిక సదుపాయాలు పరిశీలించడం, ఇక్కడ వ్యాపార సామర్థ్యాన్ని అంచనా వేయడం, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడం వీరి పర్యటన ముఖ్య ఉద్దేశ్యం. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా వివిధ అంశాలపై ప్రశ్నలడిగి వారు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను చుట్టిచూడడంతో పాటు కొబెల్కో కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు, శ్రీసిటీలోని పలు జపనీస్ కంపెనీల సీఈఓ లతో సమావేశమై చర్చించారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో జపాన్ కంపెనీల వ్యాపార విస్తరణకు జెట్రో సంస్థ సహకారం అందిస్తుంది. జెట్రో చెన్నై డైరెక్టర్ షోటా హమసాకి, సీనియర్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ హిడెకి అసబా ఈ పర్యటన సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ప్రవీణ్ మృతి చెందడం చాలా బాధాకరం,టిడిపి పార్టీకి తీరని లోటు

ఆవులపల్లి ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణానికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ మండల మాజీ అధ్యక్షులు,టిడిపి కార్యకర్త ఆవులపల్లి ప్రవీణ్ రెడ్డి గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. టిడిపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పులివర్తి నాని,ఆయన తనయుడు వినీల్ బుధవారం ప్రవీణ్ రెడ్డి మృతదేహంపై జెండా కప్పి నివాళు లర్పించి పాడె మోసి పార్టీ రుణం తీర్చుకొన్నారు. గురువారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి నాయకులు, కార్యకర్తల తో కలిసి ప్రవీణ్ రెడ్డి కుటుంబ సభ్యులు ను పరామర్శించారు. టిడిపి కార్యకర్త ప్రవీణ్ పార్టీకి తీరని లోటని పార్టీకి చేసిన సేవలు మరువలేమని ఆమె తెలిపారు .ప్రవీణ్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.మధుబాబు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గాఎం.మధు బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు.నెల్లూరు సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా సూళ్ళూరుపేట సిఐగా బాధ్యతలు స్వీకరించారు.విధి నిర్వహణలో ఉన్నతమైన ప్రతిభ కనబరిచి ఉత్తమ అధికారిగా సీఐ మధు బాబుకి మంచి పేరు తెచ్చుకున్న అధికారి సూళ్ళూరుపేట నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

అసత్యాలు,అబద్ధాలతో కలగలిపి పుట్టింది వైసిపి

మఠం భూములకు వారసులుగా ఎమ్మెల్యే అనుచరులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : అసత్యాలు ,అపద్ధాలతో పుట్టిన పార్టీ వైసిపి అని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటికి మీ పులివర్తి నాని", "బాబుతో నేను"కార్యక్రమంలో భాగంగా 44వ రోజు అయిన గురువారం తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ జనార్ధన్ కాలనీలో పులివర్తి నాని నాయకులతో కలిసి ఇంటింటికి కరపత్రాలు పంచారు. గ్రామానికి చేరుకున్న నానికి కాలనీవాసులు, నాయకులు గజమాలవేసి, పూల వర్షం కురిపిస్తూ అఖండ స్వాగతం పలికారు. నాని అందరినీ పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ, చంద్రబాబు నాయుడుని అక్రమంగా ఏ విధంగా అరెస్టు చేసి జైలులో పెట్టారో వివరిస్తూ ముందుకు సాగారు. కాలనీవాసులు తమకు పూర్తిగా మౌలిక సదుపాయాలు కొరవడినట్లు వాపోయారు. తాగునీటికి కటకటలాడాల్సి వస్తుందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో వచ్చి చెప్పిన మాటలకు మోసపోయామని, తమ కష్టాలను తామే కొనితెచ్చుకున్నామని వివరించారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలను పూర్తిగా మరిచిపోయి గ్రామాలలోకి రావటం వైసిపి వారు మానివేశారని తెలిపారు. 2024 ఎన్నికలలో తాము మోసకారులకు ఏ విధంగా బుద్ధి చెప్పాలో ఇప్పటికే నిర్ణయించుకున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న పులివర్తి నాని అనే మీకు అఖండ మెజారిటీ సంపాదించి పెట్టడానికి తామంతా కంకణబద్ధులమై ఉన్నామన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని వారితో మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తో పాటు ఆయన అనుచరులు మఠం భూములకు వారసులుగా మారారని ఎద్దేవ చేశారు. వైసీపీ నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమణకు పేటెంట్ హక్కు పొందినట్లు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే పలు పదవులను పొంది చంద్రగిరిలో ఉన్న ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు ,చెరువులు, అడవి భూములను దోచుకుంటున్నారని చెప్పారు. చెవిరెడ్డి కాలంలో చంద్రగిరిలో జరిగిన అభివృద్ధి శూన్యమని, చెప్పుకోదగిన పరిశ్రమ గాని, కంపెనీ గాని లేకపోవటం ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కోల్పోవడానికి దారితీసిందని తెలిపారు. ఎమ్మెల్యే తన అనుచరులతో యువతకు మత్తు పదార్థాలు సరఫరా చేసి పూర్తిగా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రపంచంలో రాజధాని లేని రాష్ట్రంగా మార్చారు: ఆంధ్రప్రదేశ్ ను జగన్ అండ్ కో వైసిపి నాయకులు ప్రపంచంలోనే రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని పులివర్తి నాని అన్నారు. మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడానికి పూనుకున్నారని తెలిపారు. పరదాల చాటున పర్యటించే ముఖ్యమంత్రి మనకు అవసరమా అంటూ అన్ని వర్గాలు ప్రజలు ఇప్పటికే ఆలోచిస్తున్నట్లు తెలియజేశారు. విత్తనాలు, ఎరువులు, యంత్ర పనిముట్లు ఇవ్వకుండా, కరెంట్ ఛార్జీలు పెంచి రైతన్నలను నడ్డి విరిచారని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా, విదేశా విద్యోన్నతి పథకం కింద ఆర్థిక సహాయం లేకుండా పూర్తిగా అంధకారంలోకి నెట్టేసారన్నారు. మహిళల పొదుపు సొమ్ములను గుట్టుచప్పుడు కాకుండా కాజేసి మోసం చేశారని విమర్శించారు. మహిళా సంఘాలకు బీమా పథకాన్ని రద్దు చేశారన్నారు. ఎన్నికలకు ముందు మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తానని చెప్పి, మడమతిప్పి, మోసం చేశారని వివరించారు. కల్తీ మద్యాన్ని విపరీతమైన రేట్లు తో అమ్ముతూ జగన్ తన సొంత ఖజానాను నింపుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మాయల్ ఫకీర్ గా అవతారమెత్తి టక్కుటమార విద్యలతో రాష్ట్ర సంపాదన కొల్లగొట్టి అన్ని వర్గాల వారిని ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు. అసత్య అపద్ధ మాటలతో పాలన సాగిస్తున్న వైసీపీకి 2024 ఎన్నికలలో ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు. ప్రజలందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,మహిళలు ,యువత, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో మున్సిపల్ నిధులు ఆదా

---- మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష ----



విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన పలు బిల్లులను ఆమోదించడం కోసం చైర్మన్ హలీం భాష గురువారం రోజున కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి పట్టణంలోని 31 వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు రావడం జరిగింది సమావేశం దృష్టికి అభివృద్ధికి సంబంధించిన బిల్లులను తెలపడం జరిగింది కౌన్సిల్ సభ్యులు త్యాగరాజు మాట్లాడుతూ అజెండాలోని అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరుగుతుందని తెలియజేశారు పలువురు కౌన్సిల్ సభ్యులు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిపై సమావేశంలో మాట్లాడం జరిగింది ఈ అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు చివరగా చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు తెలిపిన అన్ని అంశాలను నమోదు చేసుకుని పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు పట్టణ సమీపాన ఉన్న సమ్మర్ స్టోరేజ్ ప్రాంతంలో ఆరు కోట్ల రూపాయలతో విద్యుత్ సోలార్ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రాబోయే రెండు నెలల్లో ఈ పనులు పూర్తయి సోలార్ విద్యుత్ అందుబాటులోకి రావడం జరుగుతుందని దీనివలన మున్సిపాలిటీ నుండి ట్రాన్స్కో వారికి చెల్లిస్తున్న ప్రతినెల 15 లక్షల రూపాయలు ఆదా కావడం జరుగుతుందన్నారు ఈ మిగిలిన నిధులతో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు అంతేగాక స్పెషల్ గ్రాండ్ కింద పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం 20 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందని దీని ద్వారా దాదాపు 204 వర్కులు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు నిధులు ఏర్పాటు చేయడం జరిగిందని అదే రీతిలో మరల ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు నిధులు ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా 66 వర్కులు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి పట్టణ ప్రజలు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లలిత కుమారి కొండవీటి నాగేంద్ర మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాబుతో నేను కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం : బాబుతో నేను కార్యక్రమంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ మీ ఇంటికి మా థామస్ కార్యక్రమం కార్వేట్టానగరం పంచాయతీ బీసీ కాలనీలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో ఇరికించారని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వివరించారు. టిడిపి ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమం చేపట్టి కరపత్రాలను మహిళలకు, రైతులకు,ప్రజలకు అందజేసి అక్రమ కేసులు ఏ విధంగా పెట్టారో వివరిస్తూ ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఫోన్ ద్వారా 9261292612కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు,యూనిటీ ఇన్చార్జ్ రవి యాదవ్,87వ బూత్ కన్వీనర్ కే సందాని, సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్,త్యాగరాజు,మని,కార్యదర్శి దేవారెడ్డి,సురేష్,మునిబాబు,సుశీల,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు జీడి నెల్లూరులో డా. థామస్ పర్యటన

విశాలాంధ్ర - జీడీనెల్లూరు : మండలంలో టీడీపీ ఇన్చార్జి డా.థామస్ శుక్రవారం పర్యటిస్తు న్నట్లు మండల అధ్యక్షుడు స్వామిదాస్ తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటగా ఎస్ఆర్ పురం మండలం మాంగుంట పంచాయతీలో ఉదయం 9 గంటలకు "మన ఇంటికి మన థామస్" కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. సాయంత్రం 3 గంటలకు జీడీ నెల్లూరు మండలంలో జరిగే మండల స్థాయి క్లస్టర్, యూనిట్ ఇన్చార్, బూత్ కన్వీనర్ల సమావేశానికి అయన హాజరవుతారని అన్నారు.కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు డా. థామస్ పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నెల్లేపల్లిలో నా మట్టి నా దేశం కార్యక్రమం

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: మండలం నెల్లేపల్లి గ్రామంలో దేశవ్యాప్తంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మేరా మట్టి మేరా దేశ్" కార్యక్రమాన్ని ఎన్.వై.కే, క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బాధ్యతతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ అనిత రెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ.. మన భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లు, పౌరులను ఈ సందర్భంగా వారిని స్మరించుకొని, గౌరవించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను చేతపట్టుకుని 300 మందికి పైగా భారీ ర్యాలీని నిర్వహించి అమరవీరులు అమర్ రహే అంటూ.. నినాదాలు చేసి వీరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.వై.కే యూత్ కో ఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, క్రాస్ సంస్థ డైరెక్టర్ భూపతి, స్పీఇండియా ఫీల్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హరీష్ , క్రాస్ సంస్థ సభ్యులు దొరస్వామి, లత, భారతి, మున్నా, మోహన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాచండి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృక సమేత చౌడేశ్వరి దేవి

విశాలాంధ్ర - పుంగనూరు: చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం చదళ్ళ గ్రామంలో వెలిసి యుండు శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృక సమేత చౌడేశ్వరి దేవి దసరా ఉత్సవాలలో భాగంగా 5వ రోజు శ్రీ మహాచండి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ధరకర్త డా.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి యేడు చదళ్ల గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి కి నిర్వహిహి స్తున్న దసరమోహెూత్సవాలు చిత్తూరు జిల్లా లోనే ప్రసిద్ధ ఆలయాల్లో నిర్వహించే విదంగానే అత్య ంత వైభవంగా మా చదళ్ల గ్రామంలో చౌడేశ్వరి దేవి అమ్మవారి కి నిర్వహించడం జరుగు తున్నది. ఇక్కడ గ్రామ దేవతగా వెలిసియుండు శ్రీ సప్త మాతృక సమేత చౌడేశ్వరి దేవి చాలా మహి మాన్విత శక్తి స్వరూపిణిగా భక్తుల కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి గా ఎంతో ప్రసిద్ధి. భక్తులు తాము కోరిన కోరికలు నెరవేరాయని తిరిగి వారి అమ్మవారికి అభిషేకాలు చేసి నిమ్మకాయ దీపా రాధనతో అమ్మవారి మ్రొక్కులు చెల్లించి భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారు. అమ్మవారి దర్శనానికి దసర సందర్భంగా నిత్యం వేలాది మంది భక్తులు దసరమోహెూత్సవం లో పాల్గొంటున్నారు. అలాగే దసరా మహెూత్సవాలలో భాగంగా నేడు అమ్మవారికి వేద పండితులచే అభిషేకాలు, హెూమాలు నిర్వహించి అమ్మవారికి శ్రీ మహాచండి దేవి అలంకారం లో భక్తులకు దర్శనభాగ్యం కల్పించాము.అలాగే అమ్మవారికి లోక కల్యాణం కోసం చండి యాగం నిర్వహించడం జరిగింది. అనంతరం దసర మహెూత్సవం లో సాయంత్రం అమ్మవారికి పూజ కార్యక్రమం పూజాకార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు భక్తాదులతో సాంస్కృతిక కార్యక్రమలు, జరుగుతున్నదని అన్నారు.భక్తాదులు అమ్మవారి దర్శన అనంతరం తీర్థప్రసాదాలతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమం లో అమ్మవారి ప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.దసర మహెూత్సవ పూజ కార్యక్రమంలో వీరివెంట ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి,నరేంద్ర రెడ్డి, జయ పాల్ రెడ్డి, నారాయణ రెడ్డి,శంకర్ రెడ్డి, వెంకట రెడ్డి,వెంకట రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్యకర్త మృతి నివాళులర్పించిన దుర్గా భరత్



విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని వీఎంకే తాండా పంచాయితీ కి చెందిన ఈశ్వరమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ సతీమణి దుర్గా భరత్ మరియు మండల వైసీపీ అధ్యక్షులు బాబురెడ్డి కోకన్వీనర్ చంద్రారెడ్డి లు ఆమె మృత దేహానికి నివాళులర్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అనంతరం పది వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో ఎంపిపి సుబ్రహ్మణ్యం జెడ్పీటీసీ నితిన్ మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి స్థానిక సర్పంచ్ బాబ్జీ నాయక్, కేశవరెడ్డి, దేవేందర్ నాయక్, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సకురా ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేసేలా ఉపాధ్యాయులు,విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులతో తొమ్మిదవ జాతీయ స్థాయి ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మరియు ప్రాజెక్టు కాంపిటీషన్ ప్రదర్శనలో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి నుండి జపాన్ లో జరిగే సకురా ప్రదర్శనకు ఎంపికైన చిత్తూరు జిల్లా గుడిపాల మండలం జడ్పీహెచ్ఎస్ ఏఎల్ పురం 8వ తరగతి విద్యార్థి కే. ప్రణయ గైడ్ టీచర్ శ్రీరంగ లక్ష్మి, వీలేరు మండలం జంగంపల్లి జడ్పీహెచ్ఎస్లో 9వ తరగతి చదువుతున్న పడిగల చరణ్ తేజ్ విద్యార్థుల జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్.వి. రమణ, ఇతర సంబంధిత అధికారులతో జపాన్ లో జరిగే అంతర్జాతీయ సకురా ప్రాజెక్ట్ అండ్ ఎగ్జిబిషన్ కాంపిటీషన్ లో ప్రదర్శించే ప్రాజెక్టుకు సంబంధించి కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాటాడుతూమన దేశానికి, మన రాష్ట్రానికి మన జిల్లాకు పేరు ప్రతిష్టలు పెరిగేలా ప్రాజెక్టులను ఎలా అభివృద్ధి చేయాలో వారికి సూచనలు చేశారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్ వి రమణ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ తిరుపతి జిల్లా ప్రొఫెసర్ ఈశ్వర్ రామిరెడ్డి ప్రొఫెసర్ శ్రీరామ్ సుందర్ వివి కే.ఎస్.కాలేజ్ లెక్చరర్ భాను ప్రకాష్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కుప్పం, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కుమార్ వీరందరి ఆధ్వర్యంలో జపాన్ కు వెళ్లే ప్రోటో టైప్ ప్రాజెక్ట్కం ఎగ్జిబిట్స్ మార్పులతో భవిష్యత్తు ప్రణీతంలో పరిశోధ నాత్మకంగా మార్పులు చేర్పులతో మూడు దశ లలో అభివృద్ధి పరిచి సత్ఫలితాలతో బాల శాస్త్రవేత్తలను నుంచి జపాన్ సకురా లొ నవంబ ర్ 5 వతేది నుండి 7 వతేది వరకు జరిగే ప్రదర్శనలో పాల్గొనే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

గ్రీన్ అంబాసిడర్ కార్మి కులకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వండి

----- కలెక్టరేట్ ఎదుట గ్రీన్ అంబాసిడర్లు ధర్నా -----

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు జిల్లా గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయి జీతాల బకాయిలను చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రన్, జిల్లా కార్యదర్శి ఎస్ గోవిందస్వామి నాయకత్వంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టీ కాదండయ్య మాట్లాడుతూ కార్మికులకు సుమారు 20,25 నెలలు జీతాలు పెండింగ్లో ఉంటే ఆ కుటుంబాలు ఏ విధంగా పోషించుకోవాలి, పిల్లలను ఏ విధంగా చదివించుకోవాలి, ఎలా మనుగడ సాధించాలని ఆవేదన వ్యక్తపరిచారు.. 20, నుండి 25 నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని అనేక సందర్భాల్లో జిల్లా కలెక్టర్ దృష్టికి, డిపిఓ గారికి తీసుకెళ్లిన ఇప్పటికీ వరకు జీతాలు చెల్లించకపోవడం చాలా అన్యాయం అన్నారు. కానీ జిల్లా వ్యాప్తంగా మంత్రులు, ముఖ్యమంత్రులు సమావేశాలు జరిపినప్పుడు మాత్రం కార్మికులను రాత్రి పగలు పని చేయించుకోవడం కనీసం వారికి బస్ చార్జీలు కూడా ఇవ్వకుండా పనులు చేయించుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు అనేక సందర్భాలలో జిల్లా అధికార యంత్రాంగాన్ని దృష్టికి తీసుకొచ్చినప్పుడల్లా 15 రోజుల్లో జీతాలు వేస్తామని హామీ ఇవ్వడం తర్వాత అధికారులు మర్చిపోవడన్ని తీవ్రంగా విమర్శించారు రోజు రోజుకు నిత్యవసరదారులు పెరుగుతున్న వేతనాలు పెరగకపోవడంతో కనీసం కొనుక్కొని తినే పరిస్థితుల్లో గ్రీన్ అంబాసిడర్ కార్మికులు లేరు అని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు మాత్రం చేయించుకుంటున్నారు జీతాలు అడిగితే పని నుండి నిలిపివేస్తామని అధికారులు బెదిరించడం సరికాదన్నారు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం విడుదల చేసిన 680 జీ.వో ప్రకారం 10,000 రూపాయలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛభారత్ కార్మికులకు గుర్తింపు కార్డుతో పాటు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ అమలు చేయాలని,ఉద్యోగ భద్రత, రాజకీయ వేదింపులను అరికట్టాలని, డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోగాలు వ్యాప్తి చెందకుండా గ్రామాన్ని పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు25 నెలల బాకాయి జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు బతకమంటారా? చావమంటారా ?అని జిల్లా అధికారులను ప్రశ్నించారు .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి జోక్యం చేసుకొని గ్రీన్ అంబాసిడర్ కార్మికులు చెల్లించవలసిన పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కే . మణి, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేంద్ర ,గోవింద్ స్వామి నాయకులు యేసు పాదం ,రవి ,కృష్ణయ్య , కుమార్ ,దండమ్మ ,పద్మ ,కృష్ణయ్య, సురేష్, బాలయ్య, సంజీవి తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

పార్థివ దేహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్సీ



విశాలాంధ్ర- గుడుపల్లి: గుడిపల్లి మండల పరిధిలోని యమ గాని పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న నారాయ ణమ్మ మరణించడంతో గౌర వనీయులైన ఎమ్మెల్సీకుప్పం నియోజకవర్గ సమన్వయకర్త భరత్ ఆమె కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేస్తూ అంత్యక్రియల కోసం 10000 రూపాయలను ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది.

జగన్మోహన్కు యాదవ కమిటీ జిల్లా అధ్యక్షులు ఘననివాళి



విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : మండలం నెల్లేపల్లి గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి జగన్మోహన్ భౌతికకాయానికి గురువారం యాదవ సాధికార సమితి కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, నాయకులు వెంకటేష్, బుజ్జి తో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి, వారిలో ధైర్యాన్ని నింపారు. ఉన్నత చదువులు చదివి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థి మృతి చెందడం కుటుంబసభ్యులతో పాటు గ్రామానికి తీరని లోటు అన్నారు.

అర్ధనారీశ్వరి అలంకరణతో దర్శనమిచ్చిన శ్రీ అల్లి ఎల్లమ్మ

విశాలాంధ్ర -గంగాధరనెల్లూరు: మండల కేంద్రంలోని శ్రీ అల్లి ఎల్లమ్మ దేవస్థానంలో నవరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను ఆలయ ధర్మకర్తలు రవీంద్రారెడ్డి, పార్థసారధి రెడ్డి గుణశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. గురువారం 5వ రోజు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. శ్రీ అల్లి ఎల్లమ్మ దర్శనార్థం వచ్చిన భక్తులకు అర్ధనారీశ్వరి అలంకరణలతో దర్శనమిచ్చారు. సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

జోరుగా ఆలయ పనులు



విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని సిడి కంద్రిక పంచాయతీ కోదండ రామాపురం దళితవాడలో శ్రీ కృష్ణ దేవాలయం టిటిడి ఆధ్వర్యంలో 10లక్షలతో నిర్మాణ పనులు జోరుగా జరుగుతున్నాయి.ఈ ఆలయ నిర్మాణం డిప్యూటీ సీఎం నారాయణస్వామి కృషితో మంజూరు చేసినట్లు మాజీ సర్పంచ్ కుప్పారెడ్డి పేర్కొన్నారు.ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామన్నారు.ఆలయం తమ గ్రామానికి మంజూరు చేయడంపై డిప్యూటీ సీఎం నారాయణస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.

చప్పడిపల్లిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : చప్పిడి పల్లి నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీపీ రెడ్డప్ప సర్పంచ్ విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని, డాక్టర్ విజయ్ కాంత్ ,డాక్టర్ సుమలత, డాక్టర్ భాస్కర్ బాబు కంటి వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఉమే సల్మా గర్భకోస వ్యాధి నిపుణులు మొత్తం319 మందికి గర్భవతులు, బాలింతలకు ,చిన్న పిల్లలకు మహిళలకు, రక్తపోటు ,మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్త పరీక్షలు వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేయడం జరిగినది103 మందికి కంటి పరీక్షలు జరిపి 3 రెఫర్ చేయడం జరిగినది సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ సంక్రమిత, ఆసంక్రమిత వ్యాధుల నివారణ తీసుకో వలసిన జాగ్రత్తలు, పోషకాహారము యొక్క ప్రాముఖ్యత, గురించి ఆరోగ్య విద్య బోధించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యసిబ్బంది, సచివాలయసిబ్బంది,ఐసిడి ఎస్సి సిబ్బంది పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి



విశాలాంధ్ర- చిత్తూరు : పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, సిపిఎస్ను రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరు లో చేస్తున్న నిరవధిక నిరాహారదీక్షకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు శిబిరం వద్ద మద్దతుగా సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో పెన్షన్ విధానం రద్దు చేసినప్పటి నుండి దేశవ్యాపితంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో గత నాలుగైదు సంవత్సరాలుగా ఉద్యమం సమరశీలంగా నడుస్తున్నదని ఈ పోరాటానికి సిఐటియు మద్దతు ఎప్పుడూ ఉంటుం దన్నారు. ఈ పోరాటాన్ని అణచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తు న్నదని ఈ నిరాహారదీక్ష ఇతర సంఘాలకు, రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిపిఎస్ను రద్దు చేస్తానని గత ఎన్నికల్లో హామీనిచ్చారని, తండ్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి హామీలు నెరవేర్చినట్లు ఇతను కూడా నెరవేరుస్తాడని ప్రభుత్వ ఉద్యో గులు నమ్మారని ఇప్పుడు తెలియక వాగ్దానం చేశానని ముఖ్యమంత్రి మోసపూరిత ప్రకటనలు చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. ఉద్యోగులపట్ల విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారని అన్నారు. సిపిఎస్ రద్దుకు చేస్తున్న పోరాటం న్యాయమైనదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సిపిఎస్ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధ రించాలని, ఈ ఆందోళనకు అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. సిపిఎస్ రద్దుపై అన్నిరాజకీయ పార్టీలు తమ వైఖరి ప్రకటించాలని కోరారు ఈ దీక్షలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న పాల వెల్లువపై కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : జగనన్న పాల వెల్లువకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మోహన్ మురళి, తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అదనపు ఆదాయం కల్పించి వాడు రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు జగనన్న పాలవెల్లువలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రతి సచివాలయానికి ఒక సొసైటీని ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వం అన్నింటికన్నా లీటర్కు ఒక రూపాయి అదనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్వేటినగరం మండలంలో 9 సొసైటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి వాలంటీర్లు పాడి ఆవుల వివరాలు క్రమంగా నమోదు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ లక్ష్మీపతి,పంచాయతీ పిఎస్ మణి,కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శరవన్న రాత్రి మహెూత్సవాలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల జాంద్రపేట మల్లేశ్వర స్వామి ఆలయంలో శరవన్న రాత్రి మహెూత్సవాలు వైభవంగా జరిగాయి.మహెూత్సవ భాగంగా గురువారం మల్లేశ్వర స్వామి లక్ష్మీ గణపతి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలయంలో ఉదయం అభిషేకాలు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర దీక్షితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉభయ దారులు శ్రీ చరణ్ రెడ్డి అండ్ ఫ్యామిలీ చరణ్ డెంటల్ హాస్పిటల్ వీలేరు వారు వ్యవ హరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

పనులు ఆలస్యమైతే ఎలా...?

- సీఓసీ నిర్మాణ పనులపై కమిషనర్ అసహనం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతికే తలమానికంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్(సీఓసీ) నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని, ఇలాగైతే అనుకున్న కాల పరిమితికి పనులు పూర్తి చేయలేమంటు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దామలచెరువు హరిత అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఆమె సిటీ ఆపరేషన్ సెంటర్ కాంట్రాక్టర్లు, మున్సిపల్ ఇంజినీర్లతో నిర్మాణ పనుల తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ స్థలంలో గతంలో ఉన్న పాత భవనాల కార్యాలయాన్ని నేలమట్టం చేసి అదే స్థానంలో సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అందులో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంతో పాటు కమాండ్ కంట్రోల్ సెంటర్, సీసీ కెమెరాల పర్యవేక్షణతో కూడిన భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. అయితే సిఓసి భవనాన్ని నిర్మిస్తున్న గుత్తేదారుల ఆలస్యమైె ఆమె ఒకింత అసహనం వెలిబుచ్చారు. పనులు ఆలస్యం అవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ మరో ఐదు నెలల లోపు ఐదు స్లాబులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పనులపై ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ఆలస్యం కాకుండా వేగవంతం చేసేందుకు ప్రతిరోజు పర్యవేక్షించాలని, పనులు పూర్తి అయ్యేంతవరకు ప్రతి రోజు రిపోర్టును తనకు కచ్చితంగా అందజేయాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ కు తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ ప్రతినిధి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కుప్పిగానిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష



విశాలాంధ్ర-గుడుపల్లి: గుడిపల్లి మండల పరిధిలోని కుప్పిగానిపల్లి గ్రామపంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామ్మూర్తి ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గ సమన్వయ కర్త గౌరవనీ యులైన ఎమ్మెల్సీ భరత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన కుప్పిగానిపల్లి పంచాయతీ ప్రజలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వలు చేయని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్యం పట్ల పెద్దపీట వేసిందని, అలాగే మారుమూల గ్రామాలలోని ప్రజలకు సకాలంలో వ్యాధులను గుర్తించి వైద్యం అందించడం లక్ష్యంగా ఈ వైద్య శిబిరాలలోని డాక్టర్లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చి మెరుగైన వైద్యం చేయించు కుంటున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియ జేసారు. ఆయుష్మాన్ భవ కార్డులను, కంటి అద్దాలను,అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గుర్రప్ప, ఎంపీడీవో తాజ్ మస్రుర్, ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీటీసీ వెంకటేష్ మరియు నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

కంటి చూపు పై నిర్లక్ష్యం వద్దు : తహశీల్దార్

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మండలంలోని పాత వెంకటాపురం గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్ సెల్వి రాజా ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మండల తహశీల్దారు ఇన్బనాధన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కంటి చూపుపై నిర్లక్ష్యం వద్దని, కంటిచూపుకు ఆకుకూరలు, పోషకాలున్న వాటిని ఆహారంలో విరివిగా తీసుకోవాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసుకుని చూపు సమస్య వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు, ఎంపీటీసీ లారెన్స్, దేవేంద్రరెడ్డి, అమ్ములు, ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంకు రూ. 75000 వితరణ



విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలోని రాస్ వృద్ధాశ్రమం కు దాలాస్ ఏరియా రాయలసీమ అసోసియేషన్ (అమెరికా) ద్వారా పచ్చికాపలం గ్రామంకు చెందిన ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, యూఎస్ఏ చెందిన హేమశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మార్కొండయ్య,మాజీ సర్పంచ్ కె దొరస్వామి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి కార్వేటినగరం సర్పంచ్ ధనంజయ వర్మ సమక్షంలో రాస్ కో ఆర్డినేటర్ ప్రకాష్ కు 75 వేల రూపాయలు చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధనుం జయ వర్మ మాట్లాడుతూ అమెరికాకు చెందిన ఒకే మాట ఒకే మాట అని నినాదంతో మన వృద్ధాశ్రమం అభివృద్ధికి ఇవ్వడం చాలా అభినం దనీయమన్నారు. గ్రామం తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్ర మంలోవార్డుసభ్యులు మోహనకుమారి,వృద్ధులు పాల్గొన్నారు.

బాబు ఆరోగ్యంగా వుండాలని ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర - రామకుప్పం : మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడి ఆరోగ్యం బాగుండాలని జైలు నుంచి త్వరగా విడుదలై సంపూర్ణ ఆరోగ్యం తో ప్రజల మధ్యకు రావాలని గురువారం మండల కేంద్రమైన రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ లోని జామియా మసీదు లో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా మరియు చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి సలాంసాబ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం బైపాస్ రోడ్డు సంత గేటు పరిసరాల లోని నారా చంద్రబాబు నాయుడు అక్ర మ అరెస్టు కు గల కారణాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ త్వరలో నే బాబు జైలు నుంచి విడుదలై ప్రజాతో మమేకమౌ తాం"ని ధీమా వ్యక్తం చేశారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని లక్ష ఓట్ల మెజారిటీ తో గెలిపించడానికి ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఆదిల్ బాషా, మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప , నియాజ్ అహ్మద్, (నియ్యూ) నదీమ్ బాషా, రియాజ్ (అప్పు), చాన్ బాషా (మెకానిక్) మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి వుండాలి

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మండల సచివాలయ సిబ్బంది , సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో కుప్పం లో ఘనంగా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పం ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి వుండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శరవణ , ఎంపీపీ అశ్విని , ఎంపీడీవో కాధర్ భాష, నెహ్రూ యువ కేంద్రం జాతీయ యువ కార్యకర్త వి.బాలరాజు , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగ్గురు ఆర్డీవోలు బదిలీ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ముగ్గురు ఆర్డీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తరం జారీ చేసింది. చిత్తూరు ఆర్డీవో గా ఉన్న రేణుకను అమరావతి సాధారణ పరిపాలన శాఖకు. చిత్తూరుకు అనంతపూర్ జిల్లా చెందిన చిన్నయ్యను ఆర్డీవో గా నియమించారు. పలమనేర్ ఆర్ డి ఓ గా ఉన్న శివయ్యను అమరావతి సాధారణ పరిపాలన శాఖకు, వెయిటింగ్ లో ఉన్న మనోజ్ రెడ్డిని పలమనేరు ఆర్డిఓ గా నియమించారు. ఆర్డీవో పోస్ట్ ఖాళీగా ఉన్న కుప్పానికి శ్రీనివాసులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మోహినీ అలంకారంలో జగన్మోహనాకారుడు

విశాలాంధ్ర - తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజు గురువారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషి తుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. గజరా జులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలా టాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి పల్లకీసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడు గునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శిం చుకున్నారు. ఈ అలంకారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కాని వారు ఈ జగ న్మాయలోలులు కాక తప్పదని స్వామివారు ఈ రూపం లో చాటి చెబు తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి .ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి చెంగాలమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర - సులూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు శరన్నవరాత్రులు సందర్భముగా శ్రీ అమ్మవారికి శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానము నుంచి ఛైర్మన్, శ్రీ అంజూరి తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు పట్టు వస్త్రములు చైర్మన్, దువ్వూరు బాలచంద్రా రెడ్డి సమక్షంలో, కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో సమర్పించుట జరిగినది. చైర్మన్ ను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చైర్మన్ కుటుంబ సభ్యులను శాలువా పూలమాలతో శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థాన ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు వంకా దినేష్ కుమార్, ఓలేటి బాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు మండలం ఇరుగుళం పంచాయతీలో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని సులూరుపేట ఆర్డిఓ చంద్రముని పరిశీలించారు. గురువారం స్థానిక తహసిల్దార్ షేక్ జరీ నాతో కలిసి ఆర్డీవో చంద్రముని స్థలాన్ని పరిశీలించడం జరిగింది. శ్రీ సిటీలో ఇప్పటికే రెండు వందల పైన పరిశ్రమలు నడుస్తున్న నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్తును ఇటు పరిశ్రమల అవసరాలకు, అటు గృహ అవసరాలకు తగ్గట్టు సరఫరాను మెరుగు పరచడానికి సబ్‌స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ శాఖ అధికారులు ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో ఇరుగుళం గ్రామంలో సర్వే నెంబరు 78, 81,85,86,87 లలో పది ఎకరాలు గ్రేసింగ్ పోరంబోకు భూమిని సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రతిపాదించినట్టు తహసిల్దార్ షేక్ జరీనా పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్డీవో చంద్రముని స్థలాన్ని పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నిరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

ధరణి డిపాజిట్ పథకంలో డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీ

విశాలాంధ్ర- సత్యవేడు: చిత్తూరు సహకార కేంద్ర బ్యాంక్ యాజమాన్యం కొత్తగా తీసుకొచ్చిన ధరణి డిపాజిట్ పథకంలో డిపాజిట్ చేసే ఖాతాదారులకు అత్యధిక వడ్డీ చెల్లించడం జరుగుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ తేజస్వి చెప్పారు. ధరణి డిపాజిట్ పథకం డిపాజిట్ దార్లకు ఒక వరం అన్నారు. ఈ పథకంలో డిపాజిట్ చేసిన ఖాతాదారులకు ఎనిమిది శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. సీనియర్ సిటిజన్స్కు 0.50 శాతం ఆదనంగా వడ్డీ చెల్లిస్తామన్నారు. 2023 అక్టోబర్ 16వ తేదీ నుంచి 31 లోపు డిపాజిట్ చేసే ఖాతాదారులకు మాత్రమే ధరణి డిపాజిట్ పథకం వర్తిస్తుందన్నారు. డిపాజిట్ కాలపరిమితి 450 రోజులుగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వెయ్యి రూపాయలు పైబడి డిపాజిట్ సొమ్మును స్వీకరిస్తామన్నారు. ఖాతాదారులు చెల్లించే డిపాజిట్ సొమ్ముకు డిఐసిజిసి ఇన్సూరెన్స్ రక్షణ ఉంటుందని ఆమె వివరించారు. ఏ ఇతర వాణిజ్య బ్యాంకులు చెల్లించని విధంగా సహకార కేంద్ర బ్యాంకు ధరణి డిపాజిట్ పథకంలో డిపాజిట్ దార్లకు అధిక శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

విజయ్ కుమార్‌కు నివాళులు అర్పించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని కమ్మకండ్రిక పంచాయతీ మిట్టూరు గ్రామానికి చెందిన ఏ. విజయ్ కుమార్ మృతి చెందిన నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యుల ను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాచండీదేవిగా ఆదిలక్ష్మి

విశాలాంధ్ర - చిల్లకూరు : శరన్నవరాత్రి ఉత్సవాలలో ఐదవరోజు గురువారం ఆశ్వయుజ శుద్ధపంచమి రోజు, కలవకొండ శ్రీ ఆదిలక్ష్మి అమ్మ వారు మహాచండీదేవిగా భక్తుల కు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి అభిషేకం, ప్రత్యేక పూజ లు సాయ ంత్రం పల్లకి సేవలు వైభవంగా నిర్వ హించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ ఛైర్మన్ కందల ఆనందరావు, ఇవో కొమ్మలపూడి నవీన్ కుమార్ అన్ని చర్యలు తీసుకున్నారు.

అంగరంగ వైభవంగా

శ్రీవారి గరుడ సేవ

- లక్ష్మీ కాసులహారం ధరించి భక్తులకు దర్శనం
- 2.5 లక్షల మంది భక్తులకు సంతృప్తికర దర్శనం

విశాలాంధ్ర - తిరుమల : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మో త్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీమల యప్ప స్వామి వారు తనకెంతో ప్రీతిపా త్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల హారం ధరించి తిరుమల మాడ వీధుల్లో విహరిస్తూ భక్త కోటికి దర్శనమి చ్చారు. ఏనుగులు, అశ్వాలు ఠీవీగా గరుడ వాహనం ముందు నడుస్తుండగా.. భక్తుల కోలాటాలు, డప్పు వాయిద్యాలు, చెక్క భజనలు, దేవతా మూర్తుల కళా రూపాలతో మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా జరిగింది. గ్యాలరీల్లోనే రెండు లక్షల మంది భక్తులు ఉండగా, వెలుపల మాడవీధుల కూడల్లలో మరో 50వేల మంది భక్తులకు గరుడ వాహన దర్శనం కల్పించారు. వివిధ రకాల ప్రదర్శనల నడుమ గరుడ వాహన సేవ కోలాహలంగా సాగింది. గోవిందనామస్మరణతో తిరువీధులు మార్మోగాయి. భక్తులు అడుగడు గునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. లక్షలాది భక్తులు తిరుమలకు తరలివచ్చారు. ఉదయం నుంచి భక్తుల రద్దీ కాస్త సాధారణంగానే ఉన్నప్పటికీ మధ్యాహ్నం తర్వాత విపరీతమైన భక్తుల రద్దీ నెలకొంది. సాయంత్రానికి గ్యాలరీలన్నీ భక్తులతో నిండిపోయాయి. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు టిటిడి అన్నదానం విభాగం ఆధ్వర్యంలో అల్పాహారాలను నిరంతరం అందజేశారు. పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. అంతకుముందు గరుడ వాహనంపై ఊరేగనున్న శ్రీ మల్లయ్యప్ప స్వామి వారికి అలంకరించే లక్ష్మీకాసుల హారాన్ని టీటీడీ ఈవో ఏవీ. ధర్మారెడ్డి దంపతులు శ్రీవారి ఆలయం నుండి వాహన మండపానికి శోభయాత్రగా తీసుకొచ్చి సమర్పించారు.

ధరణి డిపాజిట్ పథకంలో డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీ

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : చిత్తూరు సహకార కేంద్ర బ్యాంక్ యాజమాన్యం కొత్తగా తీసుకొచ్చిన ధరణి డిపాజిట్ పథకంలో డిపాజిట్ చేసే ఖాతాదారులకు అత్యధిక వడ్డీ చెల్లించడం జరుగు తుందని తిరుపతి జిల్లా వరదయ్యపాలెం సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ పి రమేష్ రెడ్డి చెప్పారు. ధరణి డిపాజిట్ పథకం డిపాజిట్ దార్లకు ఒక వరం అన్నారు. ఈ పథకంలో డిపాజిట్ చేసిన ఖాతాదా రులకు ఎనిమిది శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. సీనియర్ సిటిజన్స్కు 0.50 శాతం ఆదనంగా వడ్డీ చెల్లిస్తామన్నారు. 2023 అక్టోబర్ 16వ తేదీ నుంచి 31 లోపు డిపాజిట్ చేసే ఖాతా దారులకు మాత్రమే ధరణి డిపాజిట్ పథకం వర్తిస్తుందన్నారు. డిపాజిట్ కాలపరిమితి 450 రోజులుగా ఉంటుందని ఆయన పేర్కొ న్నారు. వెయ్యి రూపాయలు పైబడి డిపాజిట్ సొమ్మును స్వీకరిస్తామ న్నారు. ఖాతాదారులు చెల్లించే డిపాజిట్ సొమ్ముకు డిఐసిజిసి ఇన్సూరెన్స్ రక్షణ ఉంటుందని మేనేజర్ వివరించారు. ఏ ఇతర వాణిజ్య బ్యాంకులు చెల్లించని విధంగా సహకార కేంద్ర బ్యాంకు ధరణి డిపాజిట్ పథకంలో డిపాజిట్ దార్లకు అధిక శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వీఆర్వో నల్లయ్యకు పదోన్నతి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు పంచాయితీ వీఆర్వో మించల నల్లయ్యకు పదోన్నతి లభించింది. ఆయన శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్లయ్య గ్రామ సేవకుడి స్థాయి నుంచి సీనియర్ అసిస్టెంట్ స్థాయికి ఎదగడం గమనార్హం. తొలుత వరదయ్యపాళెం మండలంలో 18 ఏళ్ల పాటు గ్రామ సేవకుడిగా సేవలందించారు. తదనంతరం ఆయనకు వీఆర్వోగా పదోన్నతి రాగా 14 ఏళ్ల పాటు వివిధ మండలాల్లో సేవలందించారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించింది. శ్రీకాళహస్తి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని నల్లయ్య తెలిపారు. నల్లయ్యకు పదోన్నతి రావడం పట్ల పలువురు ప్రముఖులు, దళిత సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాని



విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం ఐరంగారిపల్లి గ్రామపం చాయతీ అదుసు పల్లికి చెందిన టిడిపి నాయకుడు సుబ్రమణ్యం కుమారుడు, కోడలు ను చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పులివర్తి నాని ఆశీర్వదించారు. వివాహం అనంతరం గురువారం వరుడి స్వగృహంలో ఏర్పాటుచేసిన రిసెప్షన్ కార్యక్రమానికి నాని హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి దేవి అలంకారంలో శ్రీముత్యాలమ్మ

విశాలాంధ్ర - చిల్లకూరు : శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారు 19వ వార్షిక శరన్నవరాత్రి ఉత్సవా లలో బాగంగా గురువారం ఐదవ రోజు, శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నవగ్రహ జపం , మూలమూర్తికి అభిషేక పూజలు , సాయంత్రం సహస్రనామ అర్చన పూజా కార్యక్రమాలను ఆలయ పూజారులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అదిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాధాలను అందచేసారు. ఆలయ ఛేర్మన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి సూచనలతో , కార్యనిర్వాహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ థమ సిబ్బంది సహకారం తో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.

మాజీ కౌన్సిలర్ కర్మ క్రియల్లో పాల్గొన్నకురుగొండ్ల



విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి పట్టణం, 17వ వార్డ్ నందు తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ అయిన కలపాటి సుజాతమ్మ ఉత్తరక్రియల నందు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళీలు అర్పించి, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్యదర్శి శ్రీ గంగోడు నాగేశ్వరరావు కలిసి పరామర్శించిన మాజీ శాసనస భ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పులుకొల్లు రాజేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి బీరం రాజేశ్వరరావు, రాష్ట్ర యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, రాష్ట్ర బిసి సాధికార కమిటీ సభ్యులు తాండవ చంద్రారెడ్డి పాల్గొన్నారు

విశేష అలంకరణలో అన్నపూర్ణాదేవి

- లీలా కృష్ణ శ్రీదేవి దంపతులచే భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : విశేష అలంకరణలో అన్నపూర్ణాదేవి అమ్మవారు శారదా దేవి రూపంలో గురువారం భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా తిమ్మరాజు పల్లి గ్రామంలో ప్రముఖ న్యాయ వాది మోమిడి లీలా కృష్ణ, శ్రీదేవి దంపతుల ఆధ్వ ర్యంలో వివిధ సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, పలు రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం పూజ శ్రీ ప్రతాప్ స్వామీ జీ అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ నేపథ్య ంలోని ఆమూరి సుబ్ర హ్మణ్యం భక్త బృందంచే ఆలపించిన గానకచేరి భక్తులను ఆకట్టు కుంది. మోమిడి శ్రీదేవి ఆధ్వర్యంలో భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ అధికారులు చంగయ్య, రాజేశ్వరమ్మ, ప్రముఖ న్యాయవాది తారక రాము, వసంతమ్మ, రిటైర్డ్ ఏఎస్డబ్ల్యు భాగ్యమ్మ , తిరుపతి జిల్లా ఉప కజానా సీనియర్ అకౌంటెంట్ షర్మిల ,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్యాలరీల్లో ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్, ఈవో

- టీటీడీ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేసిన భక్తులు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమలలో గురువారం గరుడసేవ సందర్భంగా భక్తులకు అందజేస్తున్న అన్నప్రసాదాలు, ఇతర సౌకర్యాలను టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి పరిశీలించారు. గ్యాలరీల్లోని భక్తులతో ముచ్చటించి వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అన్నప్రసాదాలు, తాగునీరు నిరంతరాయంగా అందజేస్తున్నందుకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీవారి సేవకులకు ప్రశంసలునాలుగు మాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు తెల్లవారుజాము నుంచి అంకితభావంతో, భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల సేవలను టీటీడీ ఛైర్మన్, ఈవో కొనియాడారు. దాదాపు 2500 మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదాల ప్యాకింగ్, గ్యాలరీలలో అన్నప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేయడాన్ని అభినందించారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ప్రత్యక్ష పర్యవేక్షణలో నాలుగు మాడ వీధుల్లో భక్తుల సౌకర్యాలను పరిశీలిస్తున్న ఎఫ్ఏసీఏవో బాలాజీ, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, సీఈ నాగేశ్వరరావు, వీఆర్వో డా.టి.రవి తదితర సీనియర్ అధికారులను అభినందించారు.

చెంగాళమ్మకు ముక్కంటి సారె



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సూళ్లూరుపేటలో వెలసిన చెంగాళమ్మ అమ్మవారికి గురువారం శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరపున సారె అందించారు. సారె తీసుకెళ్లిన ధర్మకర్తల మండలి సభ్యులకు, ఆలయ అధికారులకు మొదట చెంగాలమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈవో ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, అధికారులతో కలిసి సారె సమర్పించారు. అనంతరం చెంగాళమ్మ అమ్మవారి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, దాసరి జయమ్మ, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీదేవి, వైసీపీ నేతలు కొండూరు నంద, వెంకటసుబ్బయ్య , దినేష్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర క్రియలో పాల్గొన్న డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి మండలం అగ్రహారంకి చెందిన ఆర్టిస్ట్ మల్లి(మల్లికార్జున) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ రోజు వారి స్వగృహం నందు జరుగుతున్న ఉత్తరక్రియలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైరం కల్పిం చారు. మల్లికార్జునకు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరంతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ పిటిషన్ వాయిదా వేయడంతో నెల్లూరు జిల్లా,రాపూరు మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన సన్నిబోయిన కృష్ణయ్య టీవల మనస్థాపానికి గురై గుండెపోటుతో స్వర్గస్తులైనారు. వారితోపాటు వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను

నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, అందు కొరకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు రోజువారీ ప్రణాళికతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కే.వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతి, జల్ జీవన్ మిషన్ అంశాలపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సిఎస్ రాజశేఖర్ సంబంధిత అధికారులతో కలిసి విజయవాడ నుండి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణ శాఖకు సంబంధించి గ్రామ సచివాలయాలు, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ లు, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు, జల్ జీవన్ మిషన్ అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన గడువు మేరకు భవన నిర్మాణ పురోగతి ఉండాలని అన్నారు. జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి వివరిస్తూ జిల్లాలో మంజూరైన 414 గ్రామ సచివాలయం భవనాలలో 197 పూర్తి అయిన వాటి మినహా మిగిలిన భవనాలు వివిధ స్థాయిల్లో ఉన్నాయని, విలేజ్ హెల్త్ క్లినిక్ లు 185 కు గాను 61 పూర్తి అయ్యాయని, రైతు భరోసా కేంద్రాలు 273 కు గానూ 132 పూర్తి అయ్యాయని కలెక్టర్ కు తెలుపగా ఈ నెల అక్టోబర్ 21 నాటికి పూర్తి స్థాయిలో ఉన్న భవనాలను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించాలని సూచించారు. అదే విధంగా వివిధ స్టేజిలు పూర్తి అయిన వాటిని వచ్చే నెల 5 నవంబర్‌లోపు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి సంబంధిత శాఖల అధికారులకు అప్పగించాలని అన్నారు. పై కప్పు పూర్తి అయిన భవనాలను 10 డిసెంబర్2023 లోపు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, రూఫ్ స్థాయి గ్రామ సచివాలయాలను 10జనవరి' 2024 లోపు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే వివిధ స్థాయిలలో ఉన్న భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద పెండింగ్ పనులను 31 డిసెంబర్2023 లోపు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళా యి కనెక్షన్లు ఏర్పాటు చేసి సంబంధిత హర్ ఘర్ జల్ సర్టిఫికేట్ ను 26 జనవరి 2024 లోపు అందచేయాలని ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ కు సూచించారు. జిల్లా పంచా యితీ అధికారి దిశా సమావేశం త్వరితగతిన ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారివిజయ్‌కుమార్,జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ పాల్గొన్నారు.

తిరుపతి నగర మహాసభలను జయప్రదం చేయండి

--- జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ---

విశాలాంధ్ర -తిరుపతి: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తిరుపతి నగర 9వ మహాసభలు అక్టోబర్ 31 వ తారీకు ఏఐటియుసి 104 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగర మహాసభ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ తెలిపారు. తిరుపతి బైరాగి పట్టేడ లో గల గంధమనేని శివయ్య భవన్ వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవిలు మాట్లాడుతూ ఏఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగర మహాసభ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన అనేక పోరాటాలు సాగించిందని స్కీమ్ వర్కర్లను. లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఇంకా అనేక సమస్యలపై పోరాటాలు సాగిస్తున్నది. అలాంటి ఏఐటీయూసీ తిరుపతి నగర మహాసభలు విజయవంతం చేయాలని యావత్తు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నగర పార్టీ కార్యదర్శి విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రశేఖర్ రెడ్డి .శివ .ఏఐటియుసి నగర అధ్యక్షులు కేవైరాజా. మహేంద్ర .బాబు .గోవింద స్వామి. ఏపీ బాల. పూర్ణ.లాజర్.పద్మనాభరెడ్డి.రామచంద్రయ్య . ప్రమీల .పార్వతి. మునీశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అండగా నిలబడదాం : బొజ్జల రిషితారెడ్డి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు అండగా నిలబడదామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని ఐదవ వార్డులో పర్యటించారు. స్థానికులు ఈమెకు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిందన్నారు. రాజకీయ కక్షతోనే ఈ అక్రమ కేసులు పెడుతున్నారని రిషితా రెడ్డి చెప్పారు. ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్న వైసీపీకి వచ్చే ఎన్ని కల్లో తగు బుద్ధి చెప్పాలని బొజ్జల రిషితారెడ్డి కోరారు. ఏపీ అభివృద్ధి చెందాలన్నా... రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎం తైనా ఉందన్నారు. శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని రిషితారెడ్డి కోరారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపిస్తే శ్రీకాళహస్తిని అభివృద్ధి బాటలో తీసుకెళ్తారన్నారు. కాగా 'భాబుతో నేను' కార్యక్ర మానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, జన సైనికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నేతలు కంతా రమేష్, విజయకుమార్, దశరథాచారి, చక్రాలఉష ,కాసరంరమేష్,వజ్రంకిషోర్,మాజీకౌన్సిలరుశాంతి తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప పాదయాత్ర కరపత్రాలు పంపిణీ

మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎం.ఆర్.పి.ఎస్ తిరుపతి జిల్లా నాయకులు విశ్వరూప పాదయాత్ర కరపత్రాలు పంపిణి గురువారం పంపిణి చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు నవంబర్ లో జరగబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిం చాలని మందకృష్ణ మాదిగ మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర జరుగుతున్నా సందర్భంలో ఆ పాదయాత్రకు సంఘీభావంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గడప గడపకు కరపత్రాల పంపిణి, సంఘీభావ పాదయాత్ర ను శ్రీకాళహస్తి టౌన్ పరిధిలో సున్నావరాలు మాదిగ పల్లిలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇర్ల రాజా మాదిగ, తొట్టంబేడు మండలంలో చిట్టాతూరు గ్రామంలో కందుకూరు కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా కో ఇన్‌ఛార్జి వెంబడి రాధాకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, వి హెచ్ పి ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య పాల్గొనారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంబడి రాధాకృష్ణ మాదిగ మాట్లాడుతూ 29 సంవత్సరాల మాదిగల ఆకాంక్ష సాధించుకోవడంలో మాదిగలంతా ఏకతాటిపై రావాలని ప్రచారంలో ముందుండి అత్యధిక సంఖ్యలో ఈ జిల్లా నుండి నవంబర్ 7న హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీకాళహస్తి టౌన్ ప్రధాన కార్యదర్శి చాట్ల వెంకటేష్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు మానేపల్లి ఈశ్వర్ మాదిగ, నేపేర్ల బాలరాజు మాదిగ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదల వాకిట్లోకి వైద్యం

---- చెరివి క్యాంపులో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ----



విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదల వాకిట్లోకి వైద్యం వచ్చినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం చెరివి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ రత్నమ్మ పరంధాం,పార్వతి సన్యాసయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పర్య వేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరిగింది. జగనన్న సురక్ష క్యాంపులో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు పౌష్టిక ఆహారాన్ని ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి,మునికృష్ణయ్య,ఏఎన్ఎం కోసి,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ కృష్ణ చైతన్య,వెల్ఫేర్ అసిస్టెంట్ నరేంద్ర,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రోహిణి కుమార్,అగ్రికల్చర్ అసిస్టెంట్ మదన్మోహన్, మహిళా పోలీసు లత,అంగన్వాడి సూపర్వైజర్ చెంచులక్ష్మి,అంగన్వాడి కార్యకర్తలు లోకేశ్వరి ,సుధ, సుగంధి, విజయలక్ష్మి,పలువురు ఆరోగ్య సిబ్బంది,గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సాంస్కృతిక సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే

మోహన్ మంత్ర ముఖ్య ఉద్దేశం

- ఆచార్య నాగరాజ్ రామారావు

మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో అట్టహాసంగా ప్రారంభమైన మోహన్ మంత్ర



విశాలాంధ్ర - చంద్రగిరి: మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో గురువారం మోహన్ మంత్ర కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఉపకులపతి ఆచార్య నాగరాజ్ రామారావు అధ్యక్షత వహించి బెలూన్‌లు ఎగిరి వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ మోహన్ మంత్ర కార్యక్రమానికి గాదంకి జాతీయ అట్మాస్ఫియర్ లేబరేటరీ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట్ రత్నం, శ్రీహరికోట అంతరిక్ష పరిశోధనా శాస్త్రవేత్త పి.గోపికృష్ణలు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఉపకులపతి ఆచార్య నాగరాజ్ రామారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక సాంస్కృతిక సామాజిక చైతన్యాన్ని పెంపొందించటమే మోహన్ మంత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతియేటా నిర్వహించే ఈ మోహన్ మంత్ర కార్యక్రమం కరోన కారణంగా రెండు సంవత్సరాలు విరామం అనంతరం నిర్వహించటం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మూడు రోజులు జరిగే కార్యక్రమంలో టెక్నో, కళాక్షేత్ర,క్లాస్ మ్యాప్, ట్రిక్స్, హారర్ హౌస్, టెక్నో ఫోలిక్స్ లాంటి సుమారు 80 సాంకేతిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమలను యంబియు మరియు శ్రీవిద్యానికేతన్ అంతర్జాతీయ పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు, వాలంటీర్లు శ్రద్ధతో మోహన్ బాబు విశ్వవిద్యాలయం క్రమశిక్షణకు మారుపేరని తెలిపే విధంగా కార్యక్రమానికి విచ్చేసిన వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. తమ అమూల్యమైన కాలాన్ని వెచ్చించి విద్యార్థులకు మంచి సందేశం అందించిన శాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ చాన్స లర్ మంచు మోహన్ బాబు, ప్రో చాన్సలర్ మంచు విష్ణు ఈ కార్యక్రమానికి దేశ,విదేశాల నుండి విచ్చేసిన 16 వేల మంది విద్యార్థులు కు అభినందన సందేశం పంపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, ప్రిన్సిపాల్ బి.ఎమ్.సతీష్,కన్వీనర్ డాక్టర్ నరేష్, కోఆర్డినేటర్ డాక్టర్ అర్పిత, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.